


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
మంగళవారం
17 సెప్టెంబర్ 2024
పేజీలు: 02




# ఆల్ టైం రికార్డ్.. రూ.1.87 కోట్లు లడ్డూ వేలం పాట

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ జాగీర్‌లో గణేశ్ లడ్డూ వేలం పాట మరోసారి రికార్డు సృష్టించింది. హైదరాబాద్‌లోని బండ్లగూడ జాగీర్‌లో ఉంది కీర్తి రిచ్‌మండ్ విల్లా. అక్కడ ఏటా భారీ ధరకు లడ్డూ వేలం పాట నిర్వహిస్తుంటారు. ఇక్కడ ఉన్న వాళ్లంతా ధనవంతులు కావడంతో లడ్డూ వేలం కూడా ఆ స్థాయిలోనే ఉంటుంది. ఈ సంవత్సరం కూడా ఆ స్థాయికి ఏ మాత్రం తగ్గనట్టుగా వేలం పాట జరిగింది. రికార్డు ధరకు లడ్డూను పాడుకున్నారు భక్తులు. కీర్తి రిచ్‌మండ్ విల్లాలో నిర్వహించిన లడ్డూ వేలంలో కమ్యూనిటీ మొత్తం పాల్గొంది. గణపతి లడ్డూను కోటీ 87 లక్షలకు సొంతం చేసుకుంది. గతంలో కూడా ఇక్కడ రికార్డు స్థాయిలో లడ్డూ అమ్ముడు పోయింది. గతేడాది కోటీ 26 లక్షలకు ఇక్కడ లడ్డు వేలంలో అమ్ముడుపోయింది. ఈసారి కూడా అంతకు మించి అన్నట్టు భక్తులు భారీ ధర పెట్టి లడ్డూను పాడుకున్నారు. ఇప్పుడు ఇదే అందరిలో చర్చనీయాంశంగా మారింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్లమండలం ముడిమ్యాలలోని గణేశ్ లడ్డూను అదే గ్రామానికి చెందిన హరికిషన్ రెడ్డి 12.16 లక్షలకు దక్కించుకున్నారు. అయితే ఎప్పుడూ కీర్తి రిచ్ మండ్ విల్లాస్ గణేశ్ లడ్డూ మాత్రం రికార్డు స్థాయి ధరలు పలుకుతుంది. ఇక్కడ లడ్డూ కోటి రూపాయలకు పైగానే వేలంలో వెళ్తుంది.







## 30లక్షల వెయ్యి పలికిన
# బాలాపూర్ లడ్డూ

1994నుంచి ప్రసిద్ధిగాంచిన హైదరాబాద్ బాలాపూర్ గణేష్ లడ్డూ వేలం ఎప్పటిలాగే ఘనంగా జరిగింది. ఈ యేడాది బాలాపూర్ లడ్డూ భారీ ధర పలికింది. భారీ అంచనాలనడుమ 30 లక్షల ఒక వెయ్యి రూపాయలకు కొలను శంకర్ రెడ్డి దక్కించుకున్నారు. స్థానికులు, ధనవంతులు, రాజకీయ నాయకులు ఈ లడ్డూ కోసం పోటీపడ్డారు. గతేడాదికంటే 3 లక్షలు పెరిగింది. ఈ మేరకు 2023 లడ్డూ వేలంలో 36 మంది పాల్గొనగా రూ.27 లక్షలకు తుర్కయాంజల్‌కు చెందిన దాసరి దయానంద రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూ వేలం పాటలో ఈసారి కొత్త నిబంధనలు పెట్టారు నిర్వాహకులు. ముందుగా 27లక్షలు కట్టిన వాళ్లకే వేలంలో అవకాశం ఇస్తామని ప్రకటించారు. దీంతో ధనవంతులు, రాజకీయ నాయకులు ఈ లడ్డూ కోసం పోటీపడ్డారు. ఇదిలా ఉంటే.. ఉదయం 10 గంటలకు శోభాయాత్ర ప్రారంభమైంది. ఊరేగింపు తర్వాత బోడ్రాయి దగ్గర లడ్డూ వేలం పాట జరిగింది. అనంతరం శోభాయాత్ర కొనసాగిస్తూ గతేడాదిలాగే సాయంత్రం 4 గంటలకు నిమజ్జనం చేయనున్నట్లు నిర్వహాకులు తెలిపారు.



### బాలాపూర్ లడ్డూ వేలం విన్నర్స్ లిస్ట్:

| | | |
|---|---|---|
| 1994 | కొలన్ మోహన్ రెడ్డి | రూ.450 |
| 1995 | కొలన్ మోహన్ రెడ్డి | 4,500 |
| 1996 | కొలన్ కృష్ణా రెడ్డి | 18,000 |
| 1997 | కొలన్ కృష్ణా రెడ్డి | 28,000 |
| 1998 | కొలన్ మోహన్ రెడ్డి | 51,000 |
| 1999 | కళ్లెం అంజి రెడ్డి | 65,000 |
| 2000 | కళ్లెం ప్రతాప్ రెడ్డి | 66,000 |
| 2001 | జి రఘునందన్ చారి | 85,000 |
| 2002 | కందాడ మాధవ రెడ్డి | 1,05,000 |
| 2003 | చిగిరింత బాల రెడ్డి | 1,55,000 |
| 2004 | కొలన్ మోహన్ రెడ్డి | 2,01,000 |
| 2005 | ఇబ్రమ్ శేఖర్ | 2,08,000 |
| 2006 | చిగిరింట తిరుపతి రెడ్డి | 3,00,000 |
| 2007 | జి రఘునందన్ చారి | 4,15,000 |
| 2008 | కొలన్ మోహన్ రెడ్డి | 5,07,000 |
| 2009 | సరిత | 5,10,000 |
| 2010 | కొడాలి శ్రీధర్ బాబు | 5,35,000 |
| 2011 | కోలన్ బ్రదర్స్ | 5,45,000 |
| 2012 | పన్నాల గోవర్ధన్ రెడ్డి | 7,50,000 |
| 2013 | తీగల కృష్ణా రెడ్డి | 9,26,000 |
| 2014 | సింగి రెడ్డి జైహింద్ రెడ్డి | 9,50,000 |
| 2015 | కళ్లెం మధన్ మోహన్ రెడ్డి | 10,32,000 |
| 2016 | కందాడి స్కైలాబ్ రెడ్డి | 14,65,000 |
| 2017 | నాగం తిరుపతి రెడ్డి | 15,60,000 |
| 2018 | తేరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా | 16,60,000 |
| 2019 | కొలన్ రామ్ రెడ్డి | 17,60,000 |
| 2020 | కరోనా కారణంగా లడ్డూ వేలం పాట రద్దు.. | |
| 2021 | రమేష్ యాదవ్ & మర్రి శశాంక్ రెడ్డి | 18,90,000 |
| 2022 | వంగేటి లక్ష్మా రెడ్డి | 24,60,000 |
| 2023 | దాసరి దయానంద రెడ్డి | 27,00,000 |
| 2024 | బాలాపూర్ కొలన్ శంకర్ రెడ్డి | 30,01,000 |



## వినాయక చవితి పండగ
# మత సామరస్యానికి ప్రతీక

వేలంలో లడ్డూను దక్కించుకున్న ముస్లిం సోదరుడు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా భట్‌పల్లిలో వినాయక వేలం పాటలో రూ.13,216లకు లడ్డూను దక్కించుకున్న ముస్లిం సోదరుడు అఫ్జల్.



## గంగమ్మ ఒడికి చేరిన
# ఖైరతాబాద్ గణేశుడు

ఖైరతాబాద్ గణేశుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఖైరతాబాద్ బాద్ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సప్తముఖ మహాగణపతి శోభాయాత్ర ప్రారంభమైంది. టెలిఫోన్ భవన్, సెక్రటేరియట్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్‌బండ్ చేరుకున్నాడు. అనంతరం వెల్డింగ్ పనులు పూర్తయిన తర్వాత.. మహాగణపతికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. నాలుగో నంబర్ క్రేన్ వద్ద లంబోధరుడిని నిమజ్జనం చేశారు. మహాగణపతి నిమజ్జనాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో ట్యాంక్‌బండ్ జనసంద్రంగా మారిపోయింది. గతపతి బప్పా మోరియా నినాదాలతో హుస్సేన్‌సాగర్ పరిసరాలు మారుమ్రోగాయి.భాగ్యనగరమే కాదు దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణేషుడికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది. ఉత్సవాలను ప్రారంభించి 70 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈసారి రికార్డు స్థాయిలో 70 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ప్రతిష్టించారు. శిల్పి చిన్న స్వామి రాజేందర్ ఆధ్వర్యంలో లంబోధరుడుని రూపొందించారు. 200 మంది కార్మికులు ఒకటిన్నర రోజులు శ్రమించి గణేషుడిని అలంకరించారు. 11 రోజులపాటు మహాగణపతిని లక్షలాది మంది భక్తులు, సందర్శకులు దర్శించుకున్నారు. ఈసారి రూ.కోటి 10 లక్షల ఆదాయం సమకూరిందని నిర్వాహకులు వెల్లడించారు. హుండీ ద్వారా రూ.70 లక్షలు రాగా, ప్రకటనలు, హోర్డింగుల ద్వారా మరో రూ.40 లక్షలు సమకూరాయి.కాగా, గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారు. పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అటు నుంచి నేరుగా ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నారు. మహాగణపతి నిమజ్జనం జరిగే క్రేన్ నంబర్ 4 వద్ద పరిశీలన జరిపారు. అక్కడి నుంచే హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జన కార్యక్రమాలను వీక్షించారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



# ఉత్కంఠకు తెర..

# ఢిల్లీ కొత్త సీఎంగా అతిషి

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేయనుండడంతో అక్కడి రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. నెక్స్ట్ సీఎం ఎవరనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొనగా.. దీనికి తెరపడింది. ఈరోజు నిర్వహించిన ఆప్ శాసనసభ పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు అతిషిని నెక్స్ట్ సీఎంగా ఎంచుకున్నారు. ఈ విషయాన్ని సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఢిల్లీ సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్న మూడవ మహిళా ముఖ్యమంత్రిగా అతిషి రికార్డులకెక్కనున్నారు. ఇంతకుముందు సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్ ఢిల్లీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. లిక్కర్ పాలసీ కేసులో అరెస్ట్ అయి ఇటీవలే బెయిల్‌పై బయటికి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరికాసేపట్లో తన పదవికి రాజీనామా చేయనున్నారు. తన రాజీనామా పత్రాన్ని లెఫ్టినెంట్ గవర్నర్‌కి అందించనున్నారు.ఢిల్లీ కొత్త సీఎంగా అతిషి ఎంపికకు కొన్ని కారణాలు ఉన్నాయి. 2013 నుంచే ఆప్‌లో విధాన నిర్ణయాల్లో ఆమెది కీలక పాత్ర పోషించారు. 2015-18 వరకు డిప్యూటీ సీఎం సిసోడియాకు సలహాదారుగా పనిచేశారు. 2020లో కల్కాజీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి పీడబ్ల్యూడీ, విద్య, కల్చర్, టూరిజం మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కేజ్రీ, సౌరభ్, సిసోడియా, జైన్ జైలుకెళ్లినప్పుడు పార్టీని, ప్రభుత్వాన్ని దగ్గరుండి నడిపించారు. వ్యవస్థలపై పట్టు, కేజీ గీసిన గీత దాటకపోవడం ఆమెకు కలిసొచ్చిన అంశాలు.

## ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసిన కేజ్రీవాల్‌కు కృతజ్ఞతలు: అతిశీ

ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రిగా అతిశీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎంగా ఎన్నికైన తర్వాత అతిశీ తొలిసారి మీడియాతో మాట్లాడారు. ముందుగా తనకు సీఎంగా అవకాశం కల్పించినందుకు కేజ్రీవాల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 'ఢిల్లీ సీఎంగా నన్ను ఎంపిక చేసిన కేజ్రీవాల్‌కు ప్రత్యకంగా కృతజ్ఞతలు. నేను వేరే పార్టీలో ఉండి ఉంటే.. బహుశా నాకు ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ కూడా దక్కేది కాదు. కానీ కేజ్రీవాల్ నాపై ఎంతో నమ్మకంతో నన్ను ఎమ్మెల్యేను, మంత్రిని చేశారు. ఈరోజు ముఖ్యమంత్రి బాధ్యతలు ఇచ్చారు. ఇలాంటిది ఆమ్ ఆద్మీ పార్టీలో మాత్రమే సాధ్యమవుతుంది. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన నాకు ఇంతటి అవకాశం కల్పించిన కేజ్రీవాల్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయను' అని అతిశీ పేర్కొన్నారు. ఢిల్లీకి ఒకే ఒక్క ముఖ్యమంత్రి ఉన్నారని.. అది అరవింద్ కేజ్రీవాలే అని అతిశీ పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆప్ అధినేతను తిరిగి ఎన్నుకోవడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా అతిశీ స్పష్టం చేశారు. 'ఢిల్లీకి ఒకే ఒక్క ముఖ్యమంత్రి ఉన్నారు.. అది అరవింద్ కేజ్రీవాలే. ఆయన్ని తిరిగి ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడమే మా లక్ష్యం. ఢిల్లీ ప్రజలు, ఆప్ ఎమ్మెల్యేలు, నేను ఆ లక్ష్యంతో పని చేస్తాం' అని అతిశీ పేర్కొన్నారు. ఇక ఇదే సమయంలో బీజేపీపై అతిశీ నిప్పులు చెరిగారు. కేజ్రీవాల్‌పై తప్పుడు కేసులు నమోదు చేసి ఆరు నెలల పాటు కటకటాల పాలు చేశారని మండిపడ్డారు.

అతిశి డమ్మీ సీఎం కాదు : మంత్రి కైలాష్ గెహ్లాట్
ఢిల్లీ నూతన సీఎంగా అతిశి ఎన్నికవడంతో పలువురు నేతలు ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు. ఢిల్లీ ఆప్ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన అతిశి ఇక ఢిల్లీ నూతన సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే అతిశి డమ్మీ సీఎం అని, అరవింద్ కేజ్రీవాల్ కనుసన్నల్లోనే ఆమె పాలన సాగిస్తారని బీజేపీ ఆరోపించింది. కాషాయ పార్టీ ఆరోపణలను ఢిల్లీ మంత్రి కైలాష్ గెహ్లాట్ తోసిపుచ్చారు. అతిశిని ఆప్ శాసనసభాపక్ష నేతగా, ఢిల్లీ తదుపరి సీఎంగా ఎమ్మెల్యేలందరూ ఏకగ్రీవంగా అంగీకరించారని పేర్కొన్నారు. బీజేపీ చవకబారు విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కాగా, ఢిల్లీ సీఎంగా అతిశీ అద్భుతంగా పనిచేస్తారని తాను ఆశిస్తున్నానని, ఆమెకు అభినందనలు తెలియచేస్తున్నానని ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా పేర్కొన్నారు. పట్నాలో మంగళవారం మనోజ్ ఝా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఢిల్లీ నూతన సీఎంగా పాలనా పగ్గాలు చేపట్టనున్న సందర్భంగా అతిశీకి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేసి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును కోరతానని రెండ్రోజుల కిందట కేజ్రీవాల్ వెల్లడించారని, కేజ్రీవాల్ బాటలో అతిశీ మెరుగైన సామర్థ్యం కనబరిచి తన పదవికి న్యాయం చేస్తారని తాను ఆశిస్తున్నానని చెప్పారు.కాగా, ఢిల్లీ తదుపరి సీఎం ఎవరన్నదానిపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. అందరూ ఊహించినట్లే మంత్రి అతిశీని కొత్త సీఎంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఖరారు చేసింది. ఈ మేరకు ఆమె పేరును తాజాగా ప్రకటించింది.



# జానీని 'మాస్టర్' అని పిలవొద్దు పూనమ్ కౌర్

జానీ మాస్టర్ ప్రస్తుతం లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఢీ కంటెస్టెంట్ మీద జానీ మాస్టర్ పలు మార్లు అత్యాచారం చేసిన ఘటన మీద ఇప్పుడు విచారణ జరుగుతోంది. అవుట్ డోర్ షూటింగ్‌లకు వెళ్లినప్పుడు, నార్సింగిలోని తన నివాసంలో పలుమార్లు బెదిరించి అత్యాచారం చేశాడని జానీ మాస్టర్ మీద ఢీ కంటెస్టెంట్ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జానీ మాస్టర్ అకృత్యాలన్నీ కూడా ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. కేరవ్యాన్‌లో కూడా వదిలి పెట్టేవాడు కాదని, చాలా సార్లు లైంగికంగా వేధించాడని, కొట్టేవాడని, ఒప్పుకోక పోతే సెట్స్ మీదే బూతులు తిట్టేవాడని, అభ్యంతరకరంగా తాకేవాడంటూ ఇలా ఆరోపణలు చేసింది. దీనిపై జానీ మాస్టర్ ఇంత వరకు స్పందించలేదు. దీంతో జానీ మాస్టర్ వ్యవహారం గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. జానీ మాస్టర్ ఎదుర్కొంటున్న ఈ ఆరోపణల కారణంగా.. పార్టీకి దూరంగా ఉండాల్సిందని జన సేన అధిష్టానం ఆదేశించింది. దీంతో పొలిటికల్‌గా, సినీ కెరీర్ పరంగా జానీ మాస్టర్‌కు ఇక ఎదురు దెబ్బలు తప్పవనిపిస్తోంది. చూస్తుంటే జానీ మాస్టర్ కెరీర్ ఇక్కడితోనే క్లోజ్ అయ్యేలా ఉంది.



# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ.. శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం

తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో వరుస సెలవుల కారణంగా శ్రీవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయి కృష్ణతేజ గెస్ట్ హౌజ్ వరకు క్యూలైన్లో నిలబడ్డారు.టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో వేంకటేశ్వరస్వామివార్ల సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 76,200 మంది భక్తులు దర్శించుకోగా 29,492 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.61 కోట్లు వచ్చిందన్నారు.

# అందుకే బాధితురాలి వివరాలు చెప్పలేం: జానీ మాస్టర్ వివాదంపై ఫిలిం ఛాంబర్!

కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదైన సంగతి తెలిసిందే. బాధితురాలు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం కేసును నార్సింగి పీఎస్‌కు బదిలీ చేయగా, ఇక్కడి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. తాజాగా జానీ మాస్టర్ వివాదంపై టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ ప్రెస్ మీట్ పెట్టింది. తమ్మారెడ్డి భరద్వాజ్, ఝాన్సీతో పాటు ప్యానెల్ సభ్యులు ఇందులో పాల్గొన్నారు. మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో ఝాన్సీ మాట్లాడుతూ.. 'బాధితురాలు మొదట మీడియాను ఆశ్రయించింది. మీడియా ఈ ఘటనను మా దృష్టికి తీసుకొచ్చింది. పని ప్రదేశంలో వేధింపులు ఉన్నాయంటూ తొలుత ఆ అమ్మాయి ఛాంబర్‌ను ఆశ్రయించింది. ఆ తర్వాత లైంగిక వేధింపుల గురించి బయటపెట్టింది. దీనిపై లీగల్‌గా విచారణ జరుగుతోంది. వేధింపులు ఎదుర్కొన్న సమయంలో ఆ అమ్మాయి మైనర్. ఆమెకు న్యాయ సహాయం అవసరం. ఇద్దరి తరఫున వాదనలు విన్నాం. 90 రోజుల్లో దీనికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని రిపోర్ట్ చేస్తాం. మా పరిధిలో మేము విచారణ పూర్తి చేశాం. అమ్మాయిలు ఎవరైనా కంప్లైంట్ చేస్తే



వారి వివరాలు మేం గోప్యంగా ఉంచుతాం. అందుకే ఈ అమ్మాయి వివరాలను కూడా బయటకు చెప్పకూడదని నిర్ణయించుకున్నాం' అని ఝాన్సీ అన్నారు. అవకాశాలు పోతాయనే భయంతో చాలా మంది తమకు ఎదురైన పరిస్థితులను చెప్పడం లేదని, ప్రతిభ ఉన్న వాళ్లకు ఇండస్ట్రీలో అవకాశాలు ఎప్పుడూ లభిస్తాయని ఝాన్సీ స్పష్టం చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. 'ఇలాంటి కేసుల కోసమే 2013లో ఆసరా అని పెట్టాం. 2018లో ప్యానల్ పెట్టాం. ఇలాంటివి ఎన్ని తీసుకొచ్చినా మహిళలకు ధైర్యం ఇవ్వలేకపోతున్నాం. ఇండస్ట్రీలో మహిళలు సేఫ్‌గా ఉంటారని తెలియజేయడానికే ఈరోజు ప్రెస్ మీట్ పెట్టాం. 90 రోజుల్లో దీనికి పరిష్కారం ఆలోచిస్తాం. మీడియా సహకారంతోనే ఏదైనా సాధ్యమవుతుంది. మీరంతా కూడా సహకరించాలని కోరుకుంటున్నా' అని అన్నారు.

# "దేవర" నుంచి అదిరిన పవర్ఫుల్ పోస్టర్.!

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం నుంచి సమయం దగ్గరకి వస్తున్న కొద్దీ మేకర్స్ కావాల్సినంత హైప్ ని అయితే ఎక్కించేస్తున్నారు. ఇలా ఇప్పుడు దేవరపై కొన్ని కొన్ని ఇంట్రెస్టింగ్ పోస్టర్స్ అయితే ఆడియెన్స్ అటెన్షన్ ని అలా పట్టుకుంటున్నాయి. ఇలా లేటెస్ట్ గా దేవర నుంచి వచ్చిన ఒక కొత్త పోస్టర్ అదిరింది అని చెప్పాలి. దేవర రిలీజ్ కి ఇంకా 10 రోజుల గ్యాప్ ఉంది అన్నట్టుగా దానిని సూచించే ఎక్స్ (X) రూపంలో డిజైన్ చేసిన పోస్టర్ వైరల్ గా మారింది. మరి ఇందులో యంగ్ ఎన్టీఆర్ కత్తి పట్టుకొని కనిపిస్తున్న విజువల్ అయితే నెక్స్ట్ లెవెల్లో ఉందని చెప్పాలి. దీనితో ఈ కొత్త పోస్టర్ చూసిన ఫ్యాన్స్ మాత్రం బాగా ఎగ్జైట్ అవుతున్నారు. ఇక ఈ భారీ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించగా సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నారు. అలాగే అనిరుద్ సంగీతం అందించిన సంగతి తెలిసిందే.






# పంజా విసురుతున్న దోమలు

హైదరాబాద్ నగరంలో దోమలు డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు మురుగు కాలువలు, నాలాల కారణంగా దోమల బెడద తీవ్రమైంది. ఇప్పటికే దోమకాటుకు గురై చాలా మంది ఆసుపత్రుల పాలయ్యారు. డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు నగర ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని నగర ప్రజలు జీహెచ్ఎంసీ కమిషనర్ ను, ఎంటమాలజీ అధికారులను కోరుతున్నారు.